# THE NAVAL ARMAMENT DEPOT CIVIL EMPLOYEES CO-OPERATIVE SOCIETY LTD.

Regd.No . B-1152,VISAKHAPATNAM

Estd : 1956

## Circular No. 10 / 2025

**On behalf of the Managing Committee, this is to inform all the soceity members that....,**

The Group Personal Accident (GPA) Policy of **Rs. 20 Lakhs is set to expire on 29-10-2025** just like last year, the managing Committee has discussed renewing the policy with several Insurance Companies. After this discussions, Reliance General Insurance Company has offered the lowest premium at **Rs. 756/- (Seven hundred Fifty Six Rupees only)** This policy not only covers Accidental death up to Rs. 20 Lakhs, but also provides full coverage for total perminent disability in the event of an accident.

Additionally, there are several extra benefits such as partial disability coverage, funeral expenses, childrens education benfits, and ambulance expenses. Considering these benefits, The Managing Committee decided to offer this policy to the members. Detailed information about the policy will be shared with members through social media (Whatsapp).

Members who wish to avail of this policy should submit their written consent through a willing letter, to **the society office by 24-10-2025.** The premium related fee will be paid to the Insurance Company through DRBF provision and the DRBF provision will be deposited again after the recovery from the salary of the month of October. We urge all members to take advantage to this benefit. Please note, this group personal accident (GPA) policy will be processed only once a year through the society office.

**Note :** In the new year, the society will distribute an individual Calender to all members, Fixed Deposit holders, and Workers. Currently there are 500 numbers of calenders in offices, and 1600 individual calenders are being prepared. The Cost of these calenders was included in the GB Book distributed by the managing Committee in March. Some members, with the primary intention of benefiting the society, have expressed that they do not want the calender. for such members, starting this year **those who do not wish to receive the calender may submit an unwilling letter by 31-10-2025** to the managing committee, delegates, or at the society office. Accordingly, proportionate calenders will be printed.

**For Governing Body**

Date : 06-10-2025

Visakhapatnam.

Secretary
**K. Appala Raju**

President
**K. Suri Reddy**

# ఎన్.ఎ.డి. సివిల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.,

Estd : 1956

రిజి. నెం. బి-1152, విశాఖపట్నం - 530 009

## సర్క్యులర్ నెం. 10/2025

సొసైటీ సభ్యులు యావన్మందికి పాలకవర్గం తరపున తెలియజేయనది ఏమనగా....

గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ (జి.పి.ఏ) 20 లక్షల పాలసీ 29-10-2025న గడువు తేది ముగియనున్నందున సొసైటీ సభ్యులకు గత సంవత్సరంవలె ఈ సంవత్సరం కూడా గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ (జి.పి.ఏ) **20 లక్షల పాలసీ** చేయుటకు ఇన్సూరెన్స్ కంపెనీ వారితో పాలకవర్గం చర్చించిన పిదప **రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు 756/- రూ॥లు (ఏడు వందల యాభై ఆరు రూపాయలకు)** అతి తక్కువ ప్రీమియంనకు L1 కొటేషన్ ఇవ్వడం జరిగింది. 20 లక్షల యాక్సిడెంటల్ డెత్‌తో పాటు అదనపు ప్రయోజనంగా ప్రమాదం జరిగిన తరువాత పూర్తి అంగవైకల్యం చెందినా కూడా 20 లక్షల పూర్తి భీమా వర్తింపబడునని తెలియజేయడంతో పాటు మరికొన్ని అదనపు ప్రయోజనాలు (పాక్షిక అంగవైకల్యము, అంత్యక్రియలు ఖర్చులు, చిల్డ్రన్ ఎడ్యుకేషన్, అంబులెన్స్ ఖర్చులు మొదలగునవి) కలిగిఉన్న ఈ పాలసీను సభ్యుల కొరకు ప్రవేశ పెట్టడం ఎంతో ఉపయోగకరమని భావించిన పాలకవర్గం ఈ పాలసీను ప్రవేశ పెట్టుటకు నిర్ణయం తీసుకోవడమైనది. ఈ పాలసీకి సంబంధించిన అన్ని వివరాలను సోషల్ మీడియా (వాట్సప్) ద్వారా సభ్యులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ యొక్క పాలసీని వినియోగించుకోదలచుకున్న వారు తేది : **24-10-2025** లోగా సొసైటీ ఆఫీసుకు మీ యొక్క ఆమోదాన్ని విల్లింగ్ లెటర్ ద్వారా వ్రాత పూర్వకంగా తెలిపిన యెడల ప్రీమియంకు సంబంధించిన రుసుమును ముందుగా డి.ఆర్.బి.ఎఫ్. ప్రొవిజన్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీవారికి చెల్లించి అక్టోబర్ నెల జీతం నుండి రికవరీ వచ్చిన పిదప తిరిగి డి.ఆర్.బి.ఎఫ్. ప్రొవిజన్‌కు జమ చేయడం జరుగుతుంది. ఈ యొక్క ప్రయోజనాన్ని సభ్యులు అందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాము. సంవత్సరమునకు ఒక్కసారి మాత్రమే ఈ యొక్క గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ (జి.పి.ఏ) పాలసీను సొసైటీ ఆఫీస్ ద్వారా ప్రాసెస్ చేయడం జరుగుతుందని సభ్యులు గమనించగలరు.

**గమనిక :** నూతన సంవత్సరం నందు సొసైటీ సభ్యులకు, ఫిక్సిడ్ డిపాజిట్ దారులకు మరియు కార్మికులందరికీ ఒక ఇండివిడ్యువల్ క్యాలెండర్ సొసైటీ తరుపున పంపిణీ చేయబడుతుంది. ప్రస్తుతం ఆఫీసుల నందు గల క్యాలెండర్స్ **500** ఇండివిడ్యువల్ క్యాలెండర్స్ **1600** ప్రింటింగ్ చేయించడం జరుగుతుంది. వీటి యొక్క ధర మార్చి నెలలో పాలకవర్గం పంపిణీ చేసిన మహజన పుస్తకంనందు పొందుపరచడమైనది. కొంతమంది సభ్యులు స్వతహాగా సొసైటీకి లాభం చేకూర్చాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారికి ఇచ్చే క్యాలెండర్ వద్దు అనుకుంటున్నారు. అటువంటి వారికి అనుగుణంగా మా పాలకవర్గం ఉన్నంత వరకు క్యాలెండర్ వద్దు అనుకునే సభ్యులు తమ యొక్క **అన్‌విల్లింగ్ లెటర్** ఈ సంవత్సరమునకుగాను తేది **:31-10-2025** లోగా పాలకమండలి వారికి గాని, డెలిగేటర్స్‌కుగాని లేదా సొసైటీ ఆఫీసు నందు అందజేసిన పిదప వాటికి అనుగుణంగా తక్కువ క్యాలెండర్స్ ప్రింటింగ్ చేయించడం జరుగుతుంది.

N.A.D.Civil Employees Co-op Society No.B1152 VIZAG

ఇట్లు

పాలకవర్గం తరుపున

తేది : 06-10-2025

విశాఖపట్నం

కె. అప్పలరాజు
కార్యదర్శి

కె. సూర్రెడ్డి
అధ్యక్షులు